


## కొమరోలులో మళ్లీ నిలిచిపోయిన
# పారిశుధ్య పనులు

వీదులలో కుప్పతెప్పలుగా నిల్వ ఉంటున్న చెత్తాచెదారం.
అంటూ వ్యాధులను తలుచుకుంటూ ఆందోళన చెందుతున్న ప్రజలు.
కొత్త టెండర్లు పిలవకపోవడంతో పారిశుద్ధ్యం
పనులు నిలిపివేసిన పాత కాంట్రాక్టు కార్మికులు.
డంపింగ్ యార్డులకు రిక్షాలు వెళ్ళవని చెబుతూ చెత్త సేకరణ పనులు
నిలిపివేసిన స్వచ్ఛభారత్ కార్మికులు.
సమస్య పరిష్కారానికి చొరవచూపని
ప్రజా ప్రతినిధులు, అధికారులు
తీవ్ర నిరసన ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు.

**కొమరోలు పెన్ పవర్ జూలై 22**

కొమరోలు పట్టణంలో పారిశుధ్యం పనులు మళ్లీ గత ఐదు రోజులుగా నిలిచిపోయాయి. దీనితో వీధులలో చెత్తాచెదారం ఎక్కడికక్కడ కుప్ప తెప్పలుగా నిలువ ఉంటున్నది. దీనికి తోడుగా వర్షాలు కురుస్తున్నందువల్ల ప్రజలు అంటు వ్యాధులను తలుచుకుంటూ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకెళితే కొమరోలు గ్రామపంచాయతీలో పారిశుద్ధం పనులు చేపట్టేందుకు నలుగురు టెండర్ కార్మికులు ,మరో 9 మంది స్వచ్ఛభారత్ కార్మికులు పనిచేస్తున్నారు .స్వచ్ఛభారత్ కార్మికులు తమకు కేటాయించిన రిక్షాలతో వీధులలో తిరుగుతూ చెత్త సేకరణ పనులు చేస్తుండగా, కాంట్రాక్ట్ కార్మికులు వారు కూడా కొన్ని వీధులలో చెత్త సేకరణ చేస్తూ స్వచ్ఛభారత్ కార్మికులు సేకరించిన చెత్తను ట్రాక్టర్లో నింపుకొని డంపింగ్ యార్డ్ కు తరలిస్తున్నారు.మళ్లీ నిలిచిపోయిన పారిశుధ్య పనులు వీసులలో గొప్పతప్పులుగా నిల్వ ఉంటున్న చెత్తాచెదారం అంటూ వ్యాధులను తెలుసుకుంటూ ఆందోళన చెందుతున్న ప్రజలు కొత్త టెండర్లు పిలవకపోవడంతో పారిశుద్ధ్యం పనులు నిలిపివేసిన పాత కాంట్రాక్టు కార్మికులు. డంపింగ్ యార్డులకు బిక్షాలు వెళ్ళవని చెత్త సేకరణ పనులు నిలిపివేసిన స్వచ్ఛభారత్ కార్మికులు. సమస్య పరిష్కారానికి చొరవచున్నది ప్రజా ప్రతినిధులు అధికారులు తీవ్ర నిరసన ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు.

కొమరోలు పట్టణంలో పారిశుధ్యం పనులు మళ్లీ గత ఐదు రోజులుగా నిలిచిపోయాయి దీనితో వీధులలో చెత్తాచెదారం ఎక్కడికక్కడ కుప్ప తెప్పలుగా నిలువ ఉంటున్నది దీనికి తోడుగా వర్షాలు కురుస్తున్నందువల్ల ప్రజలు అంటూ వ్యాధులను తలుచుకుంటూ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు .వివరాల్లోకెళితే కొమరోలు గ్రామపంచాయతీలో పారిశుద్ధం పనులు చేపట్టేందుకు నలుగురు టెండర్ కార్మికులు మరో 9 మంది స్వచ్ఛభారత్ కార్మికులు పనిచేస్తున్నారు స్వచ్ఛభారత్ కార్మికులు తమకు కేటాయించిన రిక్షాలను వీధులలో తిరుగుతూ చత్త సేకరణ పనులు చేస్తుండగా కాంట్రాక్ట్ కార్మికులు వారు కూడా కొన్ని వీధులలో చెత్త సేకరణ చేస్తూ స్వచ్ఛభారత్ కార్మికులు సేకరించిన చెత్తను ట్రాక్టర్లో నింపుకొని డంపింగ్ యార్డ్ కు

4

పెన్ పవర్
ప్రకాశం
బాపట్ల । । నెల్లూరు

**భూ ఆక్రమణలు, ఇసుక అక్రమ రవాణా**
# పూర్తిగా అరికట్టాలి
**జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి**

**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల జులై 22**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్ లో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులు వినతిపత్రాల ద్వారా తమ సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ ను వేడుకున్నారు. 83 అర్జీలు నమోదు అయ్యాయి. తన పరిధిలో ఉన్న వాటికి అక్కడికక్కడే ఆయన పరిష్కార మార్గం చూపారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులతోనూ అప్పటికప్పుడే మాట్లాడి పరిశీలనకు ఆదేశించారు. మరికొన్నింటిని విచారించాలని సూచించారు. ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతుంటే అధికారులు పట్టించుకోకపోవడం ఏమిటని పలువురు తహసిల్దార్లను జిల్లా కలెక్టర్ మందలించారు. ఆరోపణలపై విచారించి చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ ను ఆదేశించారు. ప్రభుత్వ భూములను సంరక్షించాల్సిన బాధ్యత తహసిల్దార్ లు, ఆర్డీవోలపై ఉందన్నారు. నిర్లిప్తంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బాపట్ల

తరువాయి 4లో..






# కోటి విద్యలు కార్పొరేట్ జాబ్ కోసమే
**కరస్పాండెంట్ కంచర్ల రామయ్య**

**కందుకూరు పెన్ పవర్, జూలై 22**

కోటి విద్యలు కూటి కొరకే సామెతను తిరగరాసి "కోటి విద్యలు కార్పొరేట్ జాబ్ కే" సంకల్పంతో విజయపథంలో కాలేజీని నడుపు తున్నామని ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ కరస్పాండెంట్ కంచర్ల రామయ్య పేర్కొన్నారు. సోమవారం రామయ్య ఓపెన్ ఆడిటోరియంలో జరిగిన నూతన బాచ్ ఓరిమెంటేషన్ కార్యక్ర మంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులు, తల్లిదండ్రుల నుద్దేశించి మాట్లాడారు. మారుమూల ప్రాంతమైనా తమ కాలేజీని ఎంచుకున్న వారందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆ నమ్మకం వమ్ము కాకుండా మీ బిడ్డల భవిష్యత్తుకు బంగారు బాటలు పరుస్తామని రామయ్య భరోసా ఇచ్చారు. మెకానికల్, సివిల్ బ్రాంచి విద్యార్థులకు ఉపాధికి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు. క్రమశిక్షణ, ఆటలు- పాటలు, చదువు, ఉపాధి అన్నిటా ప్రకాశాన్ని అగ్ర భాగాన నిలుపుతామని ఆయన స్పష్టం చేశారు. ఎన్సిసి చాలా కాలేజీలలో ఉందని, నాలుగేళ్ల స్థాపనలో "ప్రకాశం"విద్యార్థులు రైఫిల్ షూటింగ్, ట్రెక్కింగ్ లో అగ్ర భాగాన నిలిచి తమ కాలేజీ సత్తాను చూపారని విజేతలను ఆయన ప్రశంసించారు. ప్లేస్ మెంట్స్ లో కూడా ప్రత్యేక ప్రణాళిక, శిక్షణతో పట్టణ కాలేజీలకు ధీటుగా ఉద్యోగాలను సాధిస్తున్నామన్నారు.

సివిల్, మెకానికల్ విద్యార్థులకు అవకాశాలు:- కాలేజీ టెక్నికల్ డైరెక్టరు డా।। కె. విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్లేస్ మెంట్స్ సాధన తో పాటు అత్యధిక ప్యాకేజీకి ఎంపికయ్యే ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. ప్రస్తుతం ఫైనల్ ఇయర్ విద్యార్థులలో కనీసం

తరువాయి 4లో..



# పొంచి ఉన్న పెను ప్రమాదం
**ఆదమరిస్తే అంతే సంగతులు**

**పెన్ పవర్ పామూరు జూలై 22**



పట్టణ సమీపంలోని జాతీయ రహదారి 565 రోడ్ పక్కన సాగర్ వాటర్ పైప్లైన్ మరతుల కోసం తీసిన గుంతలను పూడ్చకుండా వదిలివేశారు. కనురెప్ప పాటు ఆదమరిస్తే అంతే సంగతులు. ఎప్పుడు రద్దీగా ఉండే నాలుగు కూడలి దగ్గర సుమారు ఏడు అడుగులు లోతు గుంత సాగర్ నీటి మరమ్మత్తులు కొరకు ఇరిగేషన్ అధికారులు గుంతను తీసి , ఆ గుంతని పూడ్చకుండా గాలికి వదిలేశారు. నిత్యం వందలాది వాహనాలతో రాకపోకలు జరుగుతున్నాయి. ఏదైనా ప్రాణాన్ని జరిగితేనే స్పందిస్తారా అని ప్రజలు అంటున్నారు. కురిసిన వర్షానికి

తరువాయి 4లో..

# బంకిగ్ హాం కెనాల్ పై నిర్మించిన బ్రిడ్జిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఏ. తమిమ్ అన్సారియా..

**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,22.**

ఒంగోలు - కొత్తపట్నం రహదారిలోని బకింగ్ హాం కెనాల్ పై నిర్మించిన బ్రిడ్జిని సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా,రహదారులు మరియు భవనాల శాఖ ఇంజనీరింగ్ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా బ్రిడ్జి నిర్మాణం ఎస్టిమేషన్స్, చేపట్టిన పనులు తదితర వివరాలను ఆర్ అండ్ బి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ లో వున్న బ్రిడ్జి సేఫ్టీ వాల్,

తరువాయి 4లో..



మూడవ పేజీ తరువాయి

## కొమరోలులో మళ్లీ నిలిచిపోయిన

# పారిశుధ్య పనులు





తరలిస్తున్నారు. ఇది కొనసాగుతున్న దిన చర్య. అయితే స్వచ్ఛభారత్ కార్మికులకు దాదాపు 20 నెలలు ,టెండర్ కార్మికులకు దాదాపు పది నెలల పాటు జీతాలు నిలిచిపోయాయి. దీనితో పారిశుధ్య కార్మికులు తీవ్ర ఇబ్బందులు గురవుతూ అనేక పర్యాయాలు సంబంధిత అధికారులకు ,ప్రజా ప్రతినిధులకు మొరపెట్టుకున్నప్పటికీ ఫలితం కనిపించకపోవడంతో ఈనెల రెండవ తేదీ నుంచి వారు సమ్మె బాట పట్టారు. గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట కూర్చుని నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఒకరోజు రోడ్డు పైన కూర్చుని రాస్తారోకో చేశారు కూడా. దీనితో దిగివచ్చిన అధికారులు 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి స్వచ్ఛభారత్ కార్మికులకు 10 నెలలకు సంబంధించిన బకాయిలు చెల్లించేందుకు అంగీకరించి సదరు వేతనాలను వారి బ్యాంకు అకౌంట్లో జమ చేశారు. దీనితో స్వచ్ఛభారత్ కార్మికులు తిరిగి విధులలో చేరారు. అయితే టెండర్లపై పనిచేస్తున్న కార్మికులకు చెల్లించవలసిన వేతనాల గురించి ఎవరు పట్టించుకోలేదు .అంతేకాక వారి టెండర్ల కాల పరిమితి కూడా ఏడాది జూన్ 30వ తేదీతో ముగిసిపోయింది .అయినప్పటికీ వారు జూలై నెలలో 18 రోజుల పాటు విధులు నిర్వహించారు. అయితే కొత్త టెండర్లు వేయటం కానీ లేదా పాత వారిని కొనసాగిస్తామని హామీ ఇవ్వకపోవడంతో టెండర్లపై పనిచేస్తున్న కార్మికులు ఈనెల 18వ తేదీ నుంచి సహాయ నిరాకరణ చేస్తూ విధులకు దూరంగా ఉంటూ వస్తున్నారు. దీనితో వారు చేయవలసిన పారిశుద్ధ్య పనులు నిలిచిపోయాయి .తాము చెత్త సేకరణ చేసి రిక్షాలలో నింపి ఆ తర్వాత ట్రాక్టర్లలో నింపవలసి ఉందని ,ట్రాక్టర్లను కాంట్రాక్టు కార్మికులు డంపింగ్ యార్డుకు తరలించవలసి ఉన్నదని ,అయితే కాంట్రాక్టు కార్మికులు విధులను బహిష్కరించడంతో తాము సేకరించిన చెత్తను డంపింగ్ యార్డుకు చేర్చే అవకాశం లేకుండా పోతుందని, డంపింగ్ యార్డ్ ల వద్దకు కేవలం ట్రాక్టర్లు మాత్రమే వెళ్తాయని రిక్షాలు వెళ్లే సౌకర్యం లేదని ,అందువల్ల తాము కూడా చెత్త సేకరణ పనులను నిలిపివేశామని స్వచ్ఛభారత్ కార్మికులు చెబుతున్నారు. అటు స్వచ్ఛభారత్ కార్మికులు, ఇటు టెండర్ పారిశుద్ధ్య కార్మికులు విధులను బహిష్కరించడంతో గత ఐదు రోజులుగా కొమరోలు పట్టణంలో అన్ని వీధులలో చెత్తాచెదారం కుప్పతెప్పలుగా రోడ్లపై చేరుతున్నది. ఇక కొమరోలు లోని ప్రధాన రోడ్డు అంచులలో దిబ్బలను తలపిస్తూ చెత్త కుప్పలు పేరుకుపోయి ఉన్నాయి. వర్షాలు కురుస్తున్నందువల్ల చెత్తాచెదారం కుళ్ళి అంటూ వ్యాధులు ఎక్కడ వ్యాపిస్తాయోనని ప్రజల ఆందోళన చెందుతున్నారు. సదురు ప్రజల సమస్యపై పెన్ పవర్ ప్రతినిధి ఎంపీడీవో నరసింహారావును సంప్రదించి వివరణ కోరగా, కొమరోలు గ్రామపంచాయతీ సర్పంచ్ ,పంచాయతీ కార్యదర్శి పారిశుద్ధ కార్మికుల సమస్యలను పరిష్కరించవలసి ఉన్నదని, అయితే కొమరోలు పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తున్న కావడి సురేష్ కుమార్ ఈనెల 31వ తేదీ వరకు సెలవుపై వెళ్లారని, ఆ మేరకు తాము రాజుపాలెం గ్రామ సచివాలయ కార్యదర్శి తిరుమలరెడ్డిని కొమరోలుకు ఇన్చార్జిగా నియమించామని, అయితే సురేష్ కుమార్ రికార్డులను తిరుమలరెడ్డికిగాని, ఈవో ఆర్ డి కి అప్పగించలేదని ,ఈ విషయమై తాను జిల్లా పంచాయతీ అధికారికి లేఖ ద్వారా తెలియజేశామని ఆయన వివరించారు . మంగళవారం ఈఓఆర్డితో కలిసి తాను గ్రామపంచాయతీ కార్యాలయానికి వెళ్లి సమస్య యొక్క వివరాలు సేకరించి తగు చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో తెలిపారు.కొమరోలు పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యను పరిష్కరించి పట్టణంలో పారిశుధ్య పనులు సజావుగా జరిగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కొమరోలు పంచాయితీ సర్పంచ్ కి, ఇతర ప్రజాప్రతినిధులకు సంబంధించిన అధికారులకు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## భూ ఆక్రమణలు, ఇసుక అక్రమ రవాణా

# పూర్తిగా అరికట్టాలి





జిల్లాను అభివృద్ధి చేయడానికి ప్రతిపాదించిన ప్రాజెక్టులపై అధికారులు మూడు రోజుల్లో నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. సాగర్ మాల కింద ఆక్వా పార్కు, హార్బర్లు, బాపట్ల నుంచి చీరాల వరకు టూరిజం హబ్ ఏర్పాటుపై నివేదిక ఇవ్వాలన్నారు. చిన్నగంజాం ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు ప్రతిపాదనలు పంపాలన్నారు. అలాగే చీరాలలో మెగా టెక్స్ టైల్స్ పార్కు అభివృద్ధి, రైల్వే ఓవర్ బ్రిడ్జి, రైల్వే అండర్ పాస్ ల నిర్మాణం ఏ ఏ ప్రాంతాలలో అవసరమో వాటిపై నివేదిక ఇవ్వాలన్నారు. సంబంధిత నివేదికలు స్థానిక పార్లమెంట్ సభ్యులు ద్వారా కేంద్ర ప్రభుత్వం దృష్టికి వెళ్తాయన్నారు. పత్రికలలో ప్రచురితమయ్యే కథనాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాలను గుర్తించాలన్నారు. సి సి ఆర్ సి కార్డుల జారీలో అధికారులు నిర్లప్తం చేయరాదని జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు అన్నారు. తహసిల్దార్లు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. సమస్యలపై వచ్చే ఫిర్యాదులను పరిశీలించి వాటికి తక్షణమే పరిష్కార మార్గం చూపాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, బాపట్ల ఆర్డిఓ జి రవీందర్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పొంచి ఉన్న పెను ప్రమాదం




రోడ్డు మార్జిన్ దెబ్బతినింది. గుంత అంచులు తెగిపడి ప్రమాదం జరిగేలా తయారయింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే గుంతను పూడ్చివేయాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

# కోటి విద్యలు కార్పొరేట్ జాబ్ కోసమే





రెండంకెల మందికి 10-12 లక్షల ప్యాకేజీ తో ఎంపికయ్యేలా శిక్షణకు సిద్ధం చేశామని డా॥ విజయ్ వెల్లడించారు. కార్పొరేట్ రంగంలో ఉద్యోగ నియామకాల సంక్షోభాన్ని అధిగమించి ఈ సంవత్సరం 85-90 శాతం విద్యార్థులను ఉద్యోగాలకు ఎంపిక చేయించామన్నారు. మెకానికల్, ఎలక్ట్రికల్ సివిల్ విద్యార్థులను హుండాయ్, టీ.వీ.ఎస్ కంపెనీలలో 40 మందికి ఉద్యోగావకాశాలు కల్పించడం విశేషమన్నారు. ఫస్టియర్ హెచ్ ఓ డి డా. సురియా మాట్లాడుతూ విద్యార్థులకు 24 గంటలు విద్యార్థుల సంశయనివృత్తికి అధ్యాపకులు అందుబాటులో ఉండడం విశేషమన్నారు. సభా నిర్వహణలో మీరావలి, జి. ప్రసాదు డా. శైలేష్, హిమబిందు, సులోచన తదితరులు పాల్గొన్నారు. తొలుత ఆఫీసులో నిర్వహించిన పూజా కార్యక్రమంలో విద్యార్థులు-తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బంకిగ్ హాం కెనాల్ పై నిర్మించిన బ్రిడ్జిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఏ. తమిమ్ ఆన్సారియా..





తదితర పనులను త్వరితగతిన పూర్తీ చేయాలని జిల్లా కలెక్టర్,ఆర్.అండ్ బి అధికారులను ఆదేశించారు.అనంతరం కొత్తపట్నం మండల కేంద్రంలో చేపట్టి అసంపూర్తిగా వున్న రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించి,పెండింగ్ లో వున్నరోడ్డు నిర్మాణ పనులను, డివైడర్ పనులను త్వరగా పూర్తీ చేయాలని కలెక్టర్,అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట ఆర్ అండ్ బి ఎస్ఈ శ్రీ దేవానందం, ఈఈ శ్రీ గోపి నాయక, తహసిల్దార్ హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజాపరిషత్ కార్యాలయం లో నేడు సీజనల్ వ్యాధులపై ప్రభుత్వ అధికారులతో మాట్లాడిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ






**దర్శి, పెన్ పవర్ జూలై 22**

దర్శి మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు జరిగిన సీజనల్ వ్యాధులపై సమావేశానికి హాజరైన డా గిట్టిపాటి లక్ష్మీ వారితో పాటు ఆర్డీవో జాన్ ఏరివిన్ ఉన్నారు. డా లక్ష్మీ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి- తాగునీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలి- ప్రత్యేకాధికారులు సంక్షేమ హాస్టళ్లు తనిఖీ చేయాలి క్షేత్రస్థాయి పర్యటనలకు పంచాయతీ కార్యదర్శులు వెళ్ళాలి- ప్రభుత్వ అధికారులను కోరిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధులపై వైద్య, ఆరోగ్య, పంచాయతీ, మున్సిపల్ సిబ్బంది కలసికట్టుగా సమన్వయంతో పనిచేయాలని దర్శి నియోజకవర్గ ఇంఛార్జీ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కోరారు. దర్శి టౌన్ లో సోమవారం సీజనల్ వ్యాధులపై జరిగిన సమావేశంలో ఆమె ప్రభుత్వ అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో డెంగ్యూ, డయేరియా, మలేరియా వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉందని దీనిపై ముందస్తు చర్యలు తీసుకోవాలని చర్చించారు. ముఖ్యంగా పట్టణంలో మురుగునీరు నిల్వ వుండే ప్రాంతాల్లో ఆయిల్‌బాల్స్ వేసి దోమల పెరుగుదలను అరికట్టాలన్నారు. మంచినీటి పైపులైన్ల లీకేజీలను గుర్తించి మరమ్మత్తులు చేయాల్సి ఉందన్నారు. దర్శి శివారు కాలనీల్లో డ్రైనేజి వ్యవస్థ సక్రమంగా లేదన్నారు. కొన్ని హోటళ్లలో ముందురోజు మాంసాహారాలను ఫ్రిజ్‌లలో పెట్టి మరు సటిరోజు వండి పెడుతున్నారని, వాటిపై నగర పంచాయతి అధికారులు తనిఖీలు చేసి అటువంటి హోటళ్లపై చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో పారి శుధ్య నిర్వహణ అధ్వాన్నంగా ఉందని, ప్రతి గ్రామ పారిశుధ్యంపై పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని గ్రామాల్లో ఓవర్‌హెడ్‌ట్యాంకులు, జీఎల్ఎస్ఆర్ ట్యాంకులు శుభ్రపరిచే విధంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. ఎక్కడైనా సీజనల్ వ్యాధులు సోకితే దానికి పంచాయతీ కార్యదర్శులే బాధ్యత తీసుకోవాల్సి ఉంటుందని... తాను ఉన్నతాధికారులతోనూ మాట్లాడతానన్నారు. సంక్షేమ హాస్టళ్లను ప్రత్యేకాధికారులు సందర్శించి పారిశుధ్యం, ఆహార పదార్థాలు తనిఖీ చేయాల్సిందిగా సూచించారు. గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత, ప్రజల ఆరోగ్యం పై కూటమి పార్టీల సభ్యులు కూడా ఎప్పటికప్పుడు ప్రభుత్వ అధికారులను అప్రమత్తం చేస్తే మంచిదని చెప్పారు. దర్శి నియోజకవర్గం ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఒక వైద్యురాలిగా తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని గొట్టిపాటి లక్ష్మి హామీనిచ్చారు.

## బంగారపు వ్యాపారులు తగు జాగ్రత్తలు పాటించాలి

### పొదిలి ఎస్ ఐ కోటయ్య



**పొదిలి, పెన్ పవర్ జూలై 22**

పొదిలిలోని బంగారపు వ్యాపారులు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని పొదిలి మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ జి కోటయ్య కోరారు సోమవారం నాడు ఆయన పోలీస్ స్టేషన్ లో బంగారపు వ్యాపారులతో సమావేశం జరిపారు ఈ సందర్భంగా ఎస్ ఐ కోటయ్య మాట్లాడుతూ భద్రతాపరమైన పలు సలహాలు సూచనలు అందించారు బంగారపు వ్యాపారులు విధిగా తమ షాపుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, అలాగే తమ షాపుల బయట కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల వారికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు అందువల్ల దొంగతనాలు చోరీలు జరిగే అవకాశం ఉండదని ఎస్ ఐ కోటయ్య సూచించారు బంగారపు షాపుల వద్ద ఎవరైనా అనుమానాస్పదంగా సంచరిస్తున్న, అటువంటి వారి సమాచారాన్ని తమకు అందజేయాలని ఎస్ ఐ కోటయ్య కోరారు.

# ప్రపంచ శాంతికోసం సంఘ కాపరులు ప్రార్థనలు చేయాలి..

### ఒంగోలు షకీనా ప్రార్థన మందిరంలో సంఘ కాపరులు సమావేశం..

**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,22**

దేశంలో, రాష్ట్రంలో శాంతి విరా జి ల్లాలని,శాంతి సామరస్యాలతో ప్రజలందరూ సుఖంగా ఉండాలని కోరుతూ ప్రతి క్రైస్తవుడు ప్రార్థన చేయాలని ఒంగోలు టౌన్ డినామినేషన్ చర్చస్ యూనియన్ప్రసిడెంట్ పాస్టర్ ఐజాక్ బాబు, సెక్రటరీ పాస్టర్ భగవాన్ దాస్ పిలుపునిచ్చారు.ఒంగోలు సుజాతనగర్ లోని షకినా ప్రార్థన మందిరంలో నగరంలోని అన్ని ప్రాంతాల నుండి 150 మంది దాకా సంఘ కాపరులు సమావేశం అయ్యారు.ఈ సమావేశంలో టౌన్ డినామినేషన్ చర్చెస్ యూనియన్ బలోపేతానికిప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.దైవ సందేశాన్ని ప్రతి ఒక్కరికి అందించేలా ప్రతి సంఘ కాపరి కృషి చేయాలని పేర్కొన్నారు. నెలవారీ జరిగే యూనియన్ సమావేశాలలో ప్రతి ఒక్కరూ పాల్గొనేలా చూడాలని సంఘ కాపరులకు సూచించారు.సంఘ పెద్దలు యోబు, జకర్యా, కృపారావు, డేవిడ్, శ్రీనివాసరావు, రమణ,రవికుమార్, శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.






# కౌలు రైతులకు సిసిఆర్ సి కార్డు తప్పనిసరి

**కొనకనమిట్ల పెన్ పవర్ జూలై 22**

కొనకనమిట్ల వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో గొట్లగట్టు, చినమనగుండం మరియు నాగంపల్లి రైతు సేవా కేంద్రాలలో సోమవారం కౌలుదారు హక్కు పత్రం గుర్తించి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడుతూ.. కౌలుదారు హక్కు పత్రం ద్వారా కౌలు రైతులకు పంట నమోదు మరియు పంట నష్టం జరిగినప్పుడు మరియు పంట భీమా కౌలు రైతులకు వర్తిస్తుందని తెలియచేశారు. కౌలుదారు హక్కు పత్రం కొరకు కౌలుదారు యజమాని యొక్క పొలం పాస్ బుక్ నకలు,ఆధార్ కార్డు,కౌలు రైతు యొక్క ఫోటో, ఆధార్ కార్డు తీసుకొని గ్రామ రెవెన్యూ అధికారినీ సంప్రదించి కౌలు కార్డు పొందవచ్చునని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రసన్న రంగలక్ష్మి , గ్రామ రెవెన్యూ అధికారి మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

# టీచ్ టూల్ శిక్షణ పరిశీలన

**కందుకూరు పెన్ పవర్, జూలై 22**

ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు నైపుణ్యాలను పెంపొందించుకుంటూ మారుతున్న కాలానికి అనుగుణంగా టెక్నాలజీపై అవగాహన కలిగి ఉండాలని నెల్లూరు జిల్లా సమగ్ర శిక్ష అకడమిక్ మానిటరింగ్ అధికారి జి. సుధీర్ బాబు తెలిపారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న తొమ్మిది రోజుల టీచ్ టూల్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలన్న లక్ష్యంతో పాఠశాల విద్యాశాఖ ' టీచ్ టూల్ ' శిక్షణా కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. దీనిలో భాగంగానే జిల్లా వ్యాప్తంగా నిష్ణాతులైన హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, సీఆర్ఎంటీలను 554 మందిని ఎంపిక చేసి వారికి శిక్షణ అందిస్తున్నామన్నారు. 9 రోజుల పాటు శిక్షణ పొందిన వీరంతా వారి స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో వారానికి రెండు రోజుల పాటు ఆయా పాఠశాలలను పరిశీలిస్తారన్నారు. తరగతి గదిలో టీచర్ అందించే బోధన ఎలా ఉంది, విద్యార్థి దానిని ఎలా అర్థం చేసుకుంటున్నాడన్న అంశాలను పరిశీలిస్తారని పేర్కొన్నారు. శిక్షణ అనంతరం సభ్యులు 40 మంది ఉపాధ్యాయుల బోధనను పరిశీలించిన అంశాలను టీచ్ యాప్ లో



అప్ లోడ్ చేసి విద్యాబోధనలో ఎలాంటి మార్పులు చేసుకోవాలో, విద్యార్థికి ఎలా నాణ్యమైన విద్యను అందించాలన్న విషయాలను ఉపాధ్యాయులకు తెలియచేస్తారన్నారు. దీనివలన విద్యార్థి తన చదువుకు మరింత పదును పెట్టి ఉత్తమంగా ఎదిగేందుకు దోహద పడుతుందన్నారు. ఈనెల 18 నుంచి 27వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 9 నుంచి సాయంత్రం 5



గంటల వరకు జరిగే ఈ శిక్షణలో సభ్యులంతా నిబద్ధతో పాల్గొని శిక్షణను విజయవంతం చేయాలని కోరారు. ట్రైనింగ్ సెంటర్ నిర్వహణ, వసతులు సమకూర్చడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కె సుబ్బారెడ్డి, ఎంటీలు, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, సీఆర్ఎంటీ లు తదితరులు పాల్గొన్నారు.

# టిఎల్ఎంలను పరిశీలించిన సబ్ కలెక్టర్





**కందుకూరు పెన్ పవర్, జూలై 22**

జాతీయ విద్యా విధానంలో భాగంగా ఈనెల 22 నుండి 28 వరకు ఆంధ్రప్రదేశ్ లోని అన్ని పాఠశాలల్లో శిక్ష సప్తహ కార్యక్రమాలు జరగనున్నాయి. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు కందుకూరు సబ్ కలెక్టర్ జి విద్యాధరి ప్రారంభోత్సవం చేశారు. విద్యార్థులు తయారుచేసిన టిఎల్ఎం ను సబ్జెక్టుల వారీగా పరిశీలించారు. విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించారు. ప్రతిరోజు ఒక కార్యక్రమం అన్ని పాఠశాలల్లో నిర్వహించబడతాయని ఉప విద్యాశాఖ అధికారి ప్రసాదరావు అన్నారు. విద్యార్థులలో నైపుణ్యాలను వెలికి తీయటానికి ఈ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని మండల విద్యాశాఖ అధికారి కూనం సుబ్బారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి టీచ్ టూల్ కార్యక్రమానికి వచ్చిన ఉపాధ్యాయులు మాస్టర్ ట్రైనీలు టీచర్లు ఈ కార్యక్రమాన్ని తిలకించారు. కందుకూరు బాలురు పాఠశాల కేజీబీవీ మోడల్ స్కూల్ విద్యార్థులు వారి యొక్క టి యల్ యం ప్రదర్శించారు విద్యార్థులు టీఎల్ఎం తయారు చేయడంలో ఎంతో నైపుణ్యాన్ని ప్రదర్శించారని ఇలాంటి ప్రదర్శనలు మిగిలిన విద్యార్థులకు మార్గదర్శకం అవుతాయని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని ద్వారక రాణి, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయిని పార్వతి ఇతర ఉపాధ్యాయినిలు ఈ కార్యక్రమాన్ని ఎంతో క్రమశిక్షణతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిసి. రవితేజ, ప్రతిభ ,రమణారెడ్డి, అమూల్య, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగుల సర్టిఫికెట్ల విచారణకు కలెక్టర్ ఆదేశాలు జారీ...

## మాదిగ సంక్షేమ పోరాట సమితి ఇచ్చిన ఫిర్యాదు పై స్పందించిన జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా..

**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,22**

2020 ల్యాబ్ టెక్నీషియన్ల ఉద్యోగుల సర్టిఫికెట్లు నకిలీవని, వాటిపై విచారణ చేయాలని ఈరోజు మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సుజన్ మాదిగ జిల్లా కలెక్టర్ ను కలిశారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాదిగ సంక్షేమ పోరాట సమితి ఇచ్చిన ఫిర్యాదు పై స్పందించి, జిల్లా వైద్యాధికారి సురేష్ ను పిలిపించి వాటిపై విచారణ చేయాలని ఆదేశించారు. 2020 ల్యాబ్ టెక్నీషియన్ నోటిఫికేషన్ లో 30 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వగా, వాటిలో 22 మంది అప్రెంటిషిప్ చేయకుండా, చేసినట్టుగా నకిలీ సర్టిఫికెట్లు పెట్టి ఉద్యోగాలు చేస్తున్నారని,సుజన్ మాదిగ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. వాటిలో 22 మందిలో కేవలం ఒక ఉద్యోగిని మాత్రమే విధుల నుండి తొలగించి,మిగతా వారిని ఎంక్వైరీ చేశామని, ఆ ఎంక్వైరీ రిపోర్టు ప్రభుత్వానికి నివేదిక పంపామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తాత్సారం చేస్తుందని కలెక్టర్ తో సుజన్ మాదిగ అన్నారు. వాటిపై స్పందించి జిల్లా



కలెక్టర్, తక్షణమే వాటిపై విచారణ చేయాలని,విచారణ జరిపించి వారిని విధుల నుంచి తొలగించాలని,అదేవిధంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా వైద్యాధికారితో అన్నారు.

# అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న రాజ్ క్లినిక్ పై వైద్య ఆరోగ్య శాఖ అధికారులు దాడి

## ః తగిన అనుమతులు లేక పోవడంతో క్లినిక్ సీజ్

## ః వరుస దాడులతో క్లినిక్ ల్యాబ్ నిర్వాహకులలో ఆందోళన


**సింగరాయకొండ, పెన్ పవర్ జులై 22:**

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు హెచ్చరించినా లెక్క చేయకుండా అనుమతులు లేకుండా యదేచ్ఛగా నిర్వహిస్తున్న ప్రయివేట్ క్లినిక్ ల్యాబ్









లపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో సింగరాయకొండ లో అరత లేకుండా నిర్వహిస్తున్న రాజ్ క్లినిక్ ని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సీజ్ చేశారు. సోమవారం ఆమేరకు సింగరాయకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారులు డా. వంశీధర్ తన సిబ్బంది సింగరాయకొండ గ్రామ పంచాయితీ లో అర్హత లేకుండా నిర్వహిస్తున్న ని క్లినిక్ ని తనిఖీ చేశారు. వైద్య అధికారులు తనిఖీ చేస్తున్న సమయం లో క్లినిక్ నిర్వహిస్తున్న అర్హత లేని నిర్వాహకుడు తన వైద్యుడి అర్హత పత్రాలు లేకపోగా అనుమతి పత్రాలు, సరయిన రికార్డులు నిర్వహణ లేక పోవడం తో చర్యలు చేపట్టారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు తనిఖీ చేసి వైద్యుడిగా అర్హత పత్రం, సరయిన అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న క్లినిక్ ని సీజ్ చేసినట్లు డా. వంశీధర్ పేర్కొన్నారు. ఈ దాడిలో సింగరాయకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఇదిలా వుండగా ఇటీవల నే పట్టాభివారి వీధి లో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న క్లినిక్ ల్యాబ్ పై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తమ బృందం తో దాడి చేసి ల్యాబ్ ని సీజ్ చేశారు. అంతే కాకుండా సింగరాయకొండ లో ప్రభుత్వ, వైద్య ఆరోగ్య శాఖ అనుమతులు లేకుండా, అర్హత లేకుండా నిర్వహిస్తున్న క్లినిక్ లు, క్లినిక్ ల్యాబ్ లు నిర్వహణలో ఉన్న సమాచారం, ఫిర్యాదుల తో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు దృష్టి పెట్టి దాడులు చేస్తున్నట్లు తెలుస్తుంది. వరుస దాడుల కారణంగా సింగరాయకొండ లో అనుమతులు అర్హతలు లేకుండా ఇర్వహించే క్లినిక్ నిర్వాహకులు, క్లినిక్ ల్యాబ్ లు నిర్వహించే వారు ఆందోళన చెందుతున్నారు.

# ఇంటూరిని సన్మానించిన కమ్మ గ్లోబల్ సమ్మిట్ నిర్వాహకులు







**కందుకూరు పెన్ పవర్, జూలై 21**

హైదరాబాద్ లోని నోవాహోటల్ లో కమ్మ గ్లోబిల్ సమ్మిట్ రెండవ రోజు కార్యక్రమాల్లో భాగంగా కందుకూరు శాసనసభ్యులుగా ఎన్నికైన ఇంటూరి నాగేశ్వరరావు ని అభినందిస్తూ, ఆయనను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.

# రోడ్డు నియమ నిబంధనలను పాటించకపోతే చర్యలు తప్పవు

## పొదిలి ఎస్ ఐ జి కోటయ్య



**పొదిలి, పెన్ పవర్ జూలై 22**

వాహనదారులు రోడ్డు నియమ నిబంధనను పాటించకపోతే చర్యలు తప్పవని పొదిలి మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ జి కోటయ్య హెచ్చరించారు సోమవారం నాడు పట్టణ శివారులోని మార్కాపురం అడ్డరోడ్డు వద్ద ఆయన వాహనాల తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ ఐ కోటయ్య ఆటో డ్రైవర్లతో సమావేశం జరిపి వారికి ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కల్పించారు పరిమితికి మించి ఆటోల్లో ప్రయాణికులను ఎక్కించడం చట్టరీత్యా నేరం అన్నారు అలాగే ఆటో డ్రైవర్లు నిర్లక్ష్యంతో, అధిక వేగంతో ఆటోలను నడిపి ప్రమాదాలకు కారణం కావద్దని ఎస్ ఐ కోటయ్య సూచించారు అలాగే వాహనాల తని ఖీల సందర్భంగా మోటారు సైకిళ్లపై నేమ్ ప్లేట్ల వద్ద, హెడ్ లైట్ ల వద్ద అంటించిన విచిత్రమైన స్టిక్కర్లను ఎస్ఐ కోటయ్య తొలగింప చేశారు ఈ కార్య క్రమంలో ఎస్ ఐ కోటయ్య తో పాటు పోలీసు సిబ్బంది కూడా పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఆనందబాబు.

**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 22**

మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని తెలుగుదేశం పార్టీ నాయకుడు మహమ్మద్ సలీం కుమారుని పెండ్లి వేడుకలలో మాజీ మంత్రి, వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు పాల్గొన్నారు. సోమవారం రాత్రి జరిగిన పెండ్లి వేడుకల్లో పాల్గొన్న ఆనందబాబు వధువు మహమ్మద్ సమీర్-వధువు జాస్మిన్ లకు అక్షింతలు వేసి,ఆశీర్వదించారు. ఎమ్మెల్యే తో పాటు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,గ్రామ పార్టీ అధ్యక్షుడు కుక్కల వెంకటేశ్వరరావు,బట్టు మల్లికార్జునరావు, డొక్కు శ్రీనివాసరావులు,ఆ దిన తాండవ కృష్ణ,అబ్దుల్ కలాం, ఇర్ఫాన్ బేగ్,షోహెల్,యడ్ల జయశీలరావు,కే సుందర్ రావు,కంభం సుధీర్,ఆదిన బసవపున్నయ్య, తెలుగుదేశం,జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా జడ సురేష్ బాబు

**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,22**



ఆంధ్రప్రదేశ్ నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షులుగా జడ సురేష్ బాబు నియమించబడ్డారు. ఈ మేరకు ఢిల్లీలోని ప్రధాన కార్యాలయం నుండి లేఖ ద్వారా సురేష్ బాబుకు సమాచారం అందింది. ఈ సందర్భంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ కార్యక్రమాలు ఆంధ్రప్రదేశ్లో విశృతం చేసి నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. సాయం చేసేందుకు ముందుకు వస్తానని అన్నారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ ద్వారా దగా పడిన బాధితులకు సత్వరనయం అందుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ మానవ హక్కుల గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. ప్రతి ఒక్కరికి రాజ్యాంగం హక్కులు కల్పించిందని ఆ హక్కులను మనం కాపాడుకోవడంలో మనకంటూ కొన్ని విధివిధానాలు ఉన్నాయని అన్నారు. బాధితులు ఎవరైనా తనను సంప్రదించవచ్చని అన్నారు. ఈ సందర్భంగా నిరుపేదలకు నూనె వస్తువులు అందజేసేందుకు జడ సురేష్ బాబు ముందుకువచ్చారు. ప్రతి ఒక్కరూ తోటి వారికి సాయపడాలని అప్పుడే మంచి సమాజం తయారవుతుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షులుగా తనకు అప్పగించిన బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించడంలో తాను పూర్తి సహకారం అందిస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో జరిగే గ్లోబల్ ఎక్సెన్స్ ఫారం కార్యక్రమాలకు నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు జడ సురేష్ బాబు హాజరవుతున్నారని,ఈ కార్యక్రమంలో ఆయన హానరబుల్ అవార్డు అందుకొనున్నారు. మానవ హక్కులు ప్రతి ఒక్కరికి సమానంగా ఉంటాయని వాటిని తమ వంతు బాధ్యతగా ప్రతి జిల్లాలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి కొత్త కమిటీని ఏర్పాటు చేసి భవిష్యత్తులో నేషనల్ హ్యూమన్ రైట్స్ ద్వారా సత్వర న్యాయం అందించేందుకు తనవంతు ప్రోత్సాహం సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన అన్నారు.

# చంద్రబాబు సుపరిపాలన చూసి ఓర్వలేని జగన్ రెడ్డి -ఖైతేతేపల్లి షాలెం రాజు

**అమృతలూరు(భట్టిప్రోలు) పెన్ పవర్ జులై 22**



రాష్ట్రంలో విధ్వంసకర పాలన సాగుతున్నదని వైసీపీ నేత జగన్మోహన్ రెడ్డి ఆరోపణలు చేయటం విడ్డూరంగా ఉందని టిడిపి నేత ఖై తేపల్లి షాలెంరాజు విమర్శించారు. సోమవారం అమృత లూరులో ఆయన విలేకరుల తో మాట్లాడుతూ ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి విధ్వంసకర పాలన నుంచి ప్రజలు విముక్తి చెంది,చంద్రబాబు నాయుడు సురక్షిత పాలన వైపు అడుగులు వేస్తుంటే దాన్ని తట్టుకోలేక, జీర్ణించుకోలేని వైసీపీ నేత జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో విధ్వంసం సృష్టించాలని చూస్తున్నారని షాలెం రాజు పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి గత ఐదేళ్ల పాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పును కూడా గౌరవించకుండా రాష్ట్రంలో కులాలు, మతాలు పార్టీల మధ్య విభేదాలు రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబు నాయుడు పాలనకు నిండా నెలన్నర కూడా కాకుండానే ప్రభుత్వంపై ఇష్టానుసారంగా మాట్లాడటం సమంజసం కాదన్నారు. అసెంబ్లీ సమావేశాలకు వెళ్లే జగన్మోహన్ రెడ్డి శాసనసభ వ్యవహారాలకు విరుద్ధంగా వెళ్లటమే కాక,అక్కడున్న పోలీసు సిబ్బందిని ఇష్టానుసారంగా దూషించటం తగదన్నారు. రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన వైసిపి ప్రభుత్వం ప్రస్తుత తరుణంలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం పునర్నిర్మాణం వైపు అడుగులు వేస్తున్న దని పారిశ్రామికవేత్త లు ఇప్పుడే రాష్ట్రం వైపు చూస్తున్న తరుణంలో జగన్ రెడ్డి ఓర్చుకోలేక ఢిల్లీ దీక్ష పేరుతో రాష్ట్రాన్ని అతలా కుతులం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. జగన్మోహన్ రెడ్డి ఎన్ని కుతంత్రాలు పన్నినా రాష్ట్ర ప్రజలు ఆయన ను విశ్వసించరని షాలెంరాజు పేర్కొన్నారు.

# జిల్లా ఎస్పీని కలిసిన వేగేశన నరేంద్ర వర్మ

**పెన్ పవర్ బాపట్ల రూరల్ జులై 22**

బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ని మర్యాదపూర్వకంగా కలిసిన బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు.



# జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం నిర్వహించిన బాపట్ల జిల్లా పోలీస్ ఎస్పీ తుషార్ డూడి





**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల జులై 22**

దివ్యంగురాలి వద్దకు స్వయంగా వెళ్ళి ఆమె సమస్యను అడిగి తెలుసుకున్న ఎస్పీ ఫిర్యాదిదారుల సమస్యలను సంతృప్తికర రీతిలో పరిష్కరించాలి ఎస్పీ ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో తమ సమస్యలు విన్నవించుకున్న 38 మంది ఫిర్యాదిదారులు. ఫిర్యాదిదారుల సమస్యలను సంతృప్తికర రీతిలో పరిష్కరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. జూలై 22న సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంను ఎస్పీ నిర్వహించారు.బాపట్ల జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన తరువాత మొట్టమొదటి సారిగా "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని ఎస్పీ నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల ఫిర్యాదులను ఎస్పీ స్వయంగా స్వీకరించి, వారితో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదిదారుల సమస్యలను చట్టపరిధిలో విచారించి సంతృప్తికార రీతిలో పరిష్కరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కుటుంబ కలహాలు, భూ వివాదాలు, ఇతర సమస్యలపై 38 మంది ఫిర్యాదీదారులు వారి సమస్యలను ఎస్పీ కి విన్నవించుకున్నారు. 20 సంత్సరాల క్రితం జరిగిన ప్రమాదంలో రెండు కాళ్లు చచ్చుబడి నడవలేని స్థితిలో ఉన్న అద్దంకి మండలం, సింగరకొండ పాలెం గ్రామానికి చెందిన దాచేపల్లి నాగ మల్లేశ్వరి అనే దివ్యంగురాలు తన సమస్యను విన్నవించుకోవడానికి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి వచ్చినది. పోలీస్ అధికారుల ద్వారా ఆమె పరిస్థితి తెలుసుకున్న ఎస్పీ స్వయంగా దివ్యంగురాలి వద్దకు వెళ్ళి ఆమె సమస్యను అడిగి తెలుసుకొని, ఆమె ఇచ్చిన ఫిర్యాదును పరిశీలించారు. వెంటనే సంబంధిత పోలీస్ అధికారికి స్వయంగా ఫోన్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకొని, త్వరిత గతిన సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి. విఠలేశ్వర్ , ఇన్స్పెక్టర్ సిహెచ్.సింగయ్య , ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దొనకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఎన్సిసి క్యాండిడేట్ ఎన్రోల్మెంట్ చేయడం



**దర్శి ,పెన్ పవర్ జులై 22**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దొనకొండ నందు ఎన్సిసి క్యాండిడేట్ ఎన్రోల్మెంట్ చేయడం జరిగింది ఈ ఎన్రోల్మెంట్ కోసం 34 ఆంధ్ర బెటాలియన్ ఒంగోలు నుండి సంతోష్కు సింగ్ మరియు ఇవి నారాయణ వచ్చారు. 8 తరగతి 9 తరగతి బాల బాలికలను ఫిజికల్గా పరీక్షించి మొత్తం 25 మంది ఎంపిక చేశారు బాలికలు 7 బాలురు 18 ఎన్రోల్మెంట్ చేయడం జరిగింది పాఠశాల ఎన్సిసి కేర్ టేకర్ అయినా కాలే నరసింహారావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది .పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల యొక్క ఆసక్తి ఎక్కువగా ఉన్నందువలన అదనంగా ఎన్రోల్మెంట్ కి అవకాశం ఇవ్వవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## పూసలపాడు పాఠశాలను తనిఖీ చేసిన మండల విద్యాశాఖ అధికారి-2 రమణారెడ్డి



**బేస్తవారిపేట, పెన్ పవర్ జూలై 22**

బేస్తవారిపేట మండలం పూసలపాడు జడ్పీహెచ్ హై స్కూల్ పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి-2 చెగిరెడ్డి వెంకట రమణారెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించిన ఉపాధ్యాయులు ఎంతమంది హాజరయ్యారు ఎంతమంది గైహాజరు అనే విషయాన్ని ప్రధానోపాధ్యాయుడు విని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు హాజరు పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనం విద్యార్థులకు మెనూ ప్రకారం కుకింగ్ ఏజెన్సీ వారు భోజనాలు తయారు చేస్తున్నారా లేదా అనే విషయాలను హెడ్మాస్టర్ ని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నోట్ బుక్స్, షూస్, విద్యార్థి సామాగ్రి వివరాలను అడిగి తెలుసుకున్నారు.మరి ముఖ్యంగా అందరికీ పాఠ్యపుస్తకాలు బ్యాగులు అందకపోతే తమకు తెలియజేయాలని సూచించారు.ఇంకా ఎవరికైనా అవసరం ఉన్నచో ఆఫీసుకు తెలియజేయవలసిందిగా కోరినారు.

## ఎస్ ఎస్ వాటర్ సర్వీసింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆకుపాటి




**పెన్ పవర్ పామూరు జూలై 22**

పట్టణంలోని స్థానిక నెల్లూరు రోడ్డు నందు కంప పెంచలయ్య , పిబిండి కార్తీక్ ఇరువురు ప్రొప్రైటర్స్ ఏర్పాటు చేసిన నూతన ఎస్ ఎస్ వాటర్ సర్వీసింగ్ ను ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకుపాటి రమణయ్య మరియు రెండో ప్రదేశిక ఎంపీటీసీ సభ్యులు ఆకుపాటి వెంకటేష్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. తదుపరి ఆకుపాటి మాట్లాడుతూ నూతన ప్రారంభించిన సర్వీసింగ్ దినదిన అభివృద్ధి చెందాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పలువురు మిత్రులు వారి శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర స్వామి దేవాలయం మాన్యం భూమిని దళితులకు ఇవ్వండి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగర కొండ**




**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల జూలై 22**

బాపట్ల జిల్లా బల్లికురువ మండలం కొణిదేన గ్రామ దళిత వాడలో గత 40 సంవత్సరాలుగా క్రితం దళితుల కి రామలింగేశ్వర స్వామి దేవాలయం మాన్యం భూమిని దళితులకు గవర్నమెంట్ వారు ఇచ్చారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వల్లేపు నరసింహం ప్రజా సమస్య ల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ జె వెంకట మురళికి సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగర కొండతొ కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా తన్నీరు సింగర కొండ మాట్లాడుతూ బల్లికురువ మండలం కొణిదేన గ్రామ దళిత వాడలో గత 40 సంవత్సరాలుగా క్రితం రామలింగేశ్వర స్వామి దేవాలయం మాన్యం భూమిని దళితులకు గవర్నమెంట్ వారు ఇచ్చారని పేర్కొన్నారు. దళిత వాడ లో కుటుంభ సభ్యులు సంఖ్య పెరిగాయన్నాయని ఒక్కొక్క కుటుంబానికి మూడు కుటుంబాలు పెరిగి ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. గవర్నమెంట్ ఇచ్చిన మాన్యం భూమిలో ఇంకా మూడు ఎకరాల భూమి దళిత వాడలో కలిసి ఉన్నదని తెలిపారు. అధికారులు విచారణ చేసి దళితులకి పట్టాలు ఇప్పించవలసినదిగా సింగర కొండ కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జె బి శ్రీధర్, బండి బండి భూషణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## "5 సంవత్సరాలు అరాచక పాలన సాగించిన జగన్ రెడ్డికి రాష్ట్రంలో ఉండే అర్హత ఉందా?"

**-తూనుగుంట్ల సాయిబాబా**




**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 22**

ఆంధ్ర రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలు విధ్వంసకర అరాచక, దుర్మార్గ,దోపిడీ పాలన సాగించిన జగన్మోహన్ రెడ్డికి రాష్ట్రంలో ఉండే అర్హత ఉందా? అంటూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా ప్రశ్నించారు. సోమవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సాయిబాబా పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నెలరోజులు కూడా కాకముందే చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో పాలించే అర్హత కోల్పోయిందని, రాష్ట్రపతి పాలన విధించాలని జగన్మోహన్ రెడ్డి కోరడం దుర్మార్గమని ఆయనన్నారు.గత ఐదు సంవత్సరాలు రాజారెడ్డి రాజ్యాంగంతో రాష్ట్రంలో రౌడీ పరిపాలన సాగించిన యువజన శ్రామిక రైతు పార్టీ ప్రభుత్వం,ఆ పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీకి చెందిన 2000 మంది వెనుకబడిన, దళిత,గిరిజన,ముస్లిం మైనార్టీ కార్యకర్తలను హత్యగావించిన విషయం జగన్మోహన్ రెడ్డి మర్చిపోయి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఇంత చేసి సినిమా ఇంకా ముందుందని ఆయన అనడం ఆయన అవివేకానికి నిదర్శనమని సాయిబాబా అన్నారు. రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థలను, పరిపాలనను పతనం చేసిన చరిత్ర జగన్మోహన్ రెడ్డిదేనని, అటువంటి వ్యవస్థలను గాడిలో పెట్టే పనిలో చంద్రబాబు నాయుడు నిమగ్నమై ఉన్నాడని సాయిబాబా అన్నారు. అధికారం లేకుండా 30 రోజులైనా ఉండలేని జగన్మోహన్ రెడ్డి ఐదు సంవత్సరాలు ఈ రాష్ట్రంలో ఉండగలడా?అంటూ ఆయన ప్రశ్నించారు. ప్రజలలో అశాంతి,అలజడి,అరాచకాన్ని సృష్టించాలని చూస్తే,చట్టాలు చూస్తూ ఊరుకోవని,నీవు నేర్పిన విద్యే నీరజాక్ష అన్న చందంగా, చట్టాలు వాటి పని అవి చేస్తాయన్నారు. ఇకనైనా మంచి బుద్ధితో చంద్రబాబు ప్రభుత్వానికి మంచి సూచనలు,సలహాలూయిస్తే బాగుంటుందని సాయిబాబా అన్నారు. సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కుక్కల వెంకటేశ్వరరావు, ఇబ్రహీం బేగ్(బుజ్జి),జంగం శ్యాంసన్,డొక్కు శ్రీనివాసరావులు, ఆదిన బసవ పున్నయ్య,యర్రంశెట్టి శంకర్,వేల్పూరి నాగేశ్వరరావు,లంకా ప్రసాద్,యడ్ల జయశీలరావు,కంభం సుధీర్,కారంపూడి శంకర్,సయ్యద్ కలాం, ఇర్ఫాన్ బేగ్, తదితరులు పాల్గొన్నారు.

## ఐదు లక్షల ప్రమాద భీమా చెక్ అందజేసిన నాగబాబు



**పుల్లల చెరువు పెన్ పవర్ జూలై 22**

జనసేన క్రియాశీలక సభ్యత్వ భీమా 5 లక్షల చెక్ ని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు చేతుల మీదుగా అందుకున్న పుల్లల చెరువు మండలం శతకోడు గ్రామానికి చెందిన జనసైనికుడు కొత్తారి గాలెయ్య కుటుంబ సభ్యులు. ప్రమాదవశాత్తు రైలు ప్రమాదంలో 8నెలల క్రితం చనిపోయిన ప్రకాశం జిల్లా పుల్లలచెరువు మండలం శతకోడు గ్రామ నివాసి జన సైనికుడు కొత్తారి గాలయ్య కుటుంబ సభ్యులకు సోమవారం మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు చేతుల మీదుగా ప్రకాశం జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్ మరియు యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి పాకనాటి గౌతం రాజు సమక్షంలో గాలయ్య కుటుంబ సభ్యులకి జనసేన క్రియాశీల పార్టీ భీమ ఐదు లక్షలు ప్రమాద భీమా చెక్కును అందజేశారు. అనంతరం గాలెయ్యా కుంటుంబ సభ్యులు మాట్లాడుతూ జనసేనా పార్టీ అధినేత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఋణ పడి ఉంటామని కుటుంబ సభ్యులు అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేనా పార్టీ మండల అధ్యక్షులు కొత్తారి అచ్చయ్య, నామాల నాగేంద్ర బాబు పాల్గొన్నారు.

## కేజీబీవీ విద్యాలయం ను తనిఖీ చేసిన మండల అధికారులు



**దర్శి, పెన్ పవర్ జూలై 22**

దొనకొండలో కేజీబీవీ విద్యాలయం నందు ఎంఈఓ సాంబశివరావు ఎంపీడీవో వి వసంతరావు నాయక్ మరియు ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పలు సూచనలు సలహాలిస్తూ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రకాశం జిల్లా దొనకొండలో జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు కస్తూర్బా గాంధీ విద్యాలయం నందు సీజనల్ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు నివారణ చర్యలు పలు అంశములను వారికి వివరిస్తూ పలు సూచనలు తెలియజేస్తూ స్కూల్ ను విజిట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాల శుభ్రత తీసుకోవాల్సిన జాగ్రత్తలు అంతేకాకుండా విద్యా విధానంపై పలు అవగాహన కార్యక్రమాన్ని వారికి బోధిస్తూ మంచి క్రమశిక్షణ విధివిధానాలపై వారికి బోధించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల అభివృద్ధి వి,అధికారి వసంతరావు నాయక్, విద్యాశాఖ అధికారి ఎం సాంబశివరావు, కేజీబీవీ ప్రిన్సిపాల్ మమత, సిబ్బంది పాల్గొన్నారు.

## కూటమి విజయంలో క్రియాశీలక సభ్యులదే కీలకపాత్ర

**-జనసేన పార్టీ వేమూరు నియోజకవర్గం సమన్వయకర్త రాజేష్**



**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 22**

కూటమి విజయంలో క్రియాశీల సభ్యులదే కీలకపాత్ర పోషించారని,జనసేన పార్టీ సిద్ధాంతాలు, భావజాలం నచ్చి తన వెంట నడిచే కార్యకర్తలను కన్నబిడ్డల్లా చూసుకునే నాయకుడు పవన్ కల్యాణ్ అని జనసేన పార్టీ వేమూరు నియోజకవర్గం సమన్వయకర్త పూసా రాజేష్ అన్నారు.ఈ నెల 18 నుంచి జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రారంభమైన నేపథ్యంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కష్టం , ధర్మం తెలిసిన మహోన్నతమైన నాయకుడు పవన్ కల్యాణ్ అంటూ కొనియాడారు.జనసేన పార్టీలో క్రియాశీలక సభ్యతం అనేది సామాజిక బాధ్యతతో కూడుకున్నదన్నారు.ఏ రాజకీయ పార్టీలో లేనివిధంగా కార్యకర్తల భద్రమైన భవితవ్యం కోసం జనసేనాని ప్రమాద భీమాతో కూడిన సభ్యత్వాన్ని రూపొందించారని పేర్కొన్నారు.అనుకోని ప్రమాదం జరిగినప్పుడు కార్యకర్తలకు,వారి కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందన్న ధైర్యాన్ని ఇవ్వటమే క్రియాశీలక సభ్యత్వ లక్ష్యమన్నారు.గత సంవత్సరంలో సుమారు 6 లక్షలకు పైగా క్రియాశీలక సభ్యత్వాలు నమోదు అయ్యాయని,మొన్న జరిగిన ఎన్నికల్లో కూటమి విజయంలో వీరంతా క్రియాశీలకంగా పనిచేశారన్నారు.ఈ నెల 18 నుంచి ప్రారంభమైన సభ్యత్వ నమోదు 28 వ తారీఖు వరకు జరిగనున్న క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమాన్ని రికార్డు స్థాయిలో విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులను ఆయన కోరారు.వైసీపీ ప్రభుత్వ పాలనలో ధ్వంసమైన వ్యవస్థలన్నింటినీ పునర్నిర్మాణం చేసేందుకు అహరహం కృషిచేస్తున్న జనసేనానికి అండగా నిలవాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నదని రాజేష్ పేర్కొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, "శిక్షా సప్తాహ్" కార్యక్రమం

**గిద్దలూరు, పెన్ పవర్ జూలై 22**

గిద్దలూరు మండలంలోనిపొదిలికొండ కొండ పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, "శిక్షా సప్తాహ్" కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.రామ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక వనరులతో బోధన సామాగ్రి ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని ఉపాధ్యాయులందరూ తాము తయారు చేసిన బోధన సామాగ్రిని ప్రదర్శించారు. ఈ బోధన సామాగ్రి విద్యార్థులకు విద్యా బోధన చేసేటప్పుడు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని హిందీ ఉపాధ్యాయులైన డాక్టర్ మొర్రి పిచ్చయ్య తెలిపారు.



## ఏరియా ప్రభుత్వ వైద్యశాలలలో వైద్యుల జనరల్ జర్జన్ జనరల్ మెడిసిన్ వైద్యుల ఖాళీ పూరించండి

**పెన్ పవరస్టాప్ రిపోర్టర్ బాపట్ల జులై 23:**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో బాపట్ల జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ వారికి బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో అర్జీ ఇవ్వటం జరిగినది. బాపట్ల ఏరియా ప్రభుత్వ వైద్యశాలలో వైద్యుల కొరత గురించి గుదే రాజారావు బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిగా అర్జీ ఇవ్వడం జరిగినది. ప్రభుత్వ వైద్యశాల పేద ప్రజలకు దేవాలయం లాంటిది అలాంటి దేవాలయంలో



డాక్టర్లు కొరత జనరల్ సర్జన్ మరియు జనరల్ మెడిసిన్ అర్హత కలిగిన డాక్టర్లు కొరతగా ఉన్నది, దయచేసి ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఈ ఖాళీలను పూరించి పేద ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్యం అందించవలసిందిగా ప్రజల పక్షాన గౌరవ కలెక్టర్ గారిని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు తురుమెళ్ళ అమ్మేశ్వరరావు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే, కఠిన చర్యలు తప్పవు

### పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లికార్జునరావు




**పొదిలి, పెన్ పవర్ జూలై 22**

పొదిలి సర్కిల్ పరిధిలో ఇసుక అక్రమ రవాణా చేస్తే, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ డి మల్లికార్జునరావు హెచ్చరించారు సోమవారం నాడు ఆయన పొదిలిలో విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని గోగినేని వారి పాలెం గ్రామం దగ్గర గల వాగులో అక్రమంగా ఇసుక తరలిస్తుండగా, దాడి జరిపి పట్టుకున్నామని రెండు ట్రాక్టర్లతో సహా ఒక జెసిబి ని కూడా సీజ్ చేయడం జరిగిందని సీఐ మల్లికార్జునరావు తెలిపారు ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు మాత్రమే ఇసుక రవాణా జరగాల్సి ఉందని, అందుకు భిన్నంగా ఎవరు వ్యవహరించిన కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ మల్లికార్జున రావు హెచ్చరించారు సమావేశంలో పొదిలి ఎస్ ఐ జి కోటయ్య కూడా పాల్గొన్నారు.

## జగ్గయ్యపేట ఎమ్మెల్యే తాతయ్య ను ప్రమాణ స్వీకారానికి ఆహ్వానించి తటవర్తిరమేష్



**కావలి పెన్ పవర్ జూలై 22**

కావలి నూతన ఆర్యవైశ్య సంఘ కావలి పట్టణ అధ్యక్షునిగా ఎన్నికైన తట్టవర్తి రమేష్ సోమవారం ఆర్యవైశ్య ముద్దుబిడ్డ జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్యని ప్రేమపూర్వకంగా ఆగస్టు 18వ తేదీన ప్రమాణస్వీకారానికి రావలసిందిగా ఆహ్వానించారు. అనంతరం జగ్గయ్యపేట శాసనసభ్యుల్ని శాలువాతో సత్కరించిన తటవర్తి వాసు, ఆర్యవైశ్య సంఘ నాయకులు.

## విద్యతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు



**కావలి పెన్ పవర్ జూలై 22**

కావలిపట్టణంలో సోమవారం డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ జవహర్ భారతి ఆధ్వర్యంలో పెంకుల ఫ్యాక్టరీ గిరిజన కాలనీలోని అంగనవాడీ కేంద్రంలో చిన్నారులకు పలకలు, పుస్తకాలు, పెన్సిళ్ళు ,గర్భవతులకు ఐరన్ సిరప్పులు పంపిణి చేశారు. ఈసందర్భంగా డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ మనోహరరెడ్డి,డైరెక్టర్ తాతిరెడ్డి,సామాజిక కార్యకర్త మాలకొండారెడ్డి మాట్లాడుతూ, గిరిజన కాలనీలోని బాలలందరు బడిలోవుండాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను బాగా చదివించాలని, చిన్నారులకు విద్యయే ఉజ్వల భవిష్యత్తని తెల్పారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ శారద, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## పొదిలి చిన్న చెరువు విధ్వంసానికి కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### సిపిఐ నాయకులు వెంకటరత్నం

**పొదిలి, పెన్ పవర్ జూలై 22**




పొదిలి పట్టణంలోని చిన్న చెరువు విధుంసానికి కారకులపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని మండల సిపిఐ కార్యదర్శి కె వెంకటరత్నం డిమాండ్ చేశారు సోమవారం నాడు ఆయన పొదిలిలో మాట్లాడుతూ పొదిలిలోని చిన్న చెరువు ప్రాంతాన్ని కొందరు స్వార్ధ ప్రయోజనాల కోసం మట్టిని త్రవ్వి తీసుకుని వెళు తున్నప్పటికీ అరికట్టాల్సిన అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని వెంకటరత్నం ఆక్షేపించారు ఇప్పటికే చిన్న చెరువు 100 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో ఉన్నప్పటికీ ప్రస్తుతం కొంత భాగం ఆక్రమణలకు కూడా గురైందని ఆయన చెప్పారు పంటలకు సాగునీరు అందించే చిన్న చెరువును విచ్ఛిన్నం చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు అధికారులు ఇదేవిధంగా ఉదాసీనత వైఖరి అవలంబిస్తే, పంటలకు సాగునీరు అందించే చిన్న చెరువు ప్రాంతం కనుమరుగు అయ్యే ప్రమాదం ఉందని వెంకటరత్నం ఆందోళన వ్యక్తం చేశారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు మేల్కొని చిన్న చెరువు ప్రాంతాన్ని పరిరక్షించే విధంగా గట్టి చర్యలు చేపట్టాలని వెంకటరత్నం కోరారు.

# అత్యంత ఘనంగా సెయింట్ ఆన్స్‌లో బి.టెక్ ఫస్టియర్ విద్యార్థుల పరిచయ కార్యక్రమ వేడుకలు

**చీరాల, జూలై 22,పెన్ పవర్**

చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నా లజి, అటానమస్ హెూదాలో, బి.టెక్ మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థుల పరిచయ కా ర్యక్రమాన్ని నిర్వహించామని, కళాశాల సెక్రటరి వనమా రామ కృష్ణా రావు, కళాశాల కరస్పాం డెంట్ యస్. లక్ష్మణరావు లు సంయుక్తంగా తెలిపారు.ముఖ్య అతిధిగా జె.యన్.టి.యు (కె) కాకినాడ వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె.వి.యస్.జి.మురళీకృష్ణ, హా జరై మాట్లాడుతూ, ఇంజనీరింగ్ విద్యార్థుల సీట్లన్నీ భర్తీ అవ్వ డం అభినందించదగిన విషయ మన్నారు.కళాశాల ప్రతినిధులు మాట్లాడుతూ, విద్యార్థులు మా పై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టు కొంటామని, ప్రతి ఏడాది మెరు గైన విద్యను అందించడానికి కృషిచేస్తామని, ఆధునాతన రీతిలో విద్యాబోధన అందజేస్తా మని, మన దేశానికి భావి పౌరు లను అందించటానికి మావిద్యా సంస్థ ఎప్పుడు కృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా కళా శాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జగ దీష్ బాబు మాట్లాడుతూ, వి ద్యార్థులు తమ బి.టెక్ చదువు ను అభ్యసించటానికి, సెయింట్ ఆన్స్ కళాశాలను ఎంచుకోవ టం ఉత్తమమైనదని, అంకిత భావంతో పనిచేసే అధ్యాపకు లు, సకల సౌకర్యాలతో విద్యా ర్థులకు మంచి భవిష్యత్తు నిర్మి స్తుందని తెలిపారు. కళాశాలకు గల అక్రిడిటేషన్స్, వివిధ సంస్థ లతో కల మెమొరాండమ్ ఆఫ్ అండర్ స్టాండింగ్స్, కళాశాల లో విద్యార్థులకు కల్పిస్తున్న ఉద్యోగ అవకాశాలు తదితర వాటి గూర్చి వివరంగా తెలియ జేశారు. అన్ని విషయాలలో విద్యార్థులకు, మేనేజ్మెంట్, అ ధ్యాపకుల సహకారం ఉంటుం దని తెలిపారు. విద్యార్థులు అ హర్నిశలు శ్రమచేసి, మార్కెట్ డిమాండ్ కు అనుగుణంగా, త గు టెక్నాలజిలను అభ్యసించి, మంచి ఉద్యోగ అవకాశలను పొందాలని ఆకాంక్షించారు. నమ్మకం, ధృడమైన విశ్వాసం తో, విద్యను అభ్యసించి, విజ్ఞా నాన్ని పెంపొందించుకోవాలని, సెయింట్ ఆన్స్ కళాశాల, తల్లి తండ్రులు గర్వించే విధంగా, ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విచ్చేసిన ఔ



త్సాహిక పారిశ్రామిక వేత్త, పూర్వ విద్యార్థిని దివి సాహితి మాట్లాడుతూ, కళాశాల విద్యా ర్థులు ఉద్యోగాలను సృష్టించే పారిశ్రామిక వేత్తలుగా రూపొం దాలని ఆకాంక్షించారు.ముఖ్య అతిధి జె.యన్.టి.యు.కె, వైస్ చాన్సలర్ డాక్టర్.కె.వి.యస్.జి మురళీకృష్ణ మాట్లాడుతూ, వి ద్యార్థులు ఆత్మ విశ్వాసం కలిగి ఉండాలని, చదివే సమయంలో విద్యార్జనపై దృష్టిని నిలపాలని, నేర్చుకున్న విషయాలను ఆచర ణలో పెట్టాలని సూచించారు. చదువుమీద దృష్టిని పెట్టి, జీవి తంలో ఉన్నత స్థాయిలో స్థిరప డాలని ఆకాంక్షించారు. యూని వర్సిటి పూర్వ విద్యార్థులు సా ధించిన పలు విజయాలను, వి ద్యార్థులకు వివరంగా తెలియ జేశారు. విద్యార్థులు తాము చేసే ప్రయత్నాలమీదే, తమ భవిష్యత్తు ఆధారపడి ఉంటుం దన్నారు. ప్రతిరోజు నేర్చుకోవ టం ద్వారా, ఎంతో విజ్ఞానాన్ని సముపార్జించవచ్చునన్నారు. నేర్చుకొనే ప్రతి విషయాన్ని అక్ష ర బద్ధంచేసినట్లైతే, అది ఎంత గానో ఉపయోగ పడుతుందని, ఇంగ్లీష్ ను తప్పనిసరిగా ఇంజ నీరింగ్ మొదటి సంవత్సరం నుండే నేర్చుకోవాలని, చిన్న చిన్న వాక్యాలను నేర్చుకోవడం ద్వారా, ఇంగ్లీషు భాషను నేర్చు కోవచ్చునని తెలిపారు. ఉన్నత స్థాయి లక్ష్యాలను ఎంచుకొని, దానిని సాధించే ప్రయత్నం చే యాలన్నారు. విద్యార్థుల తల్లి తండ్రులు, విద్యార్థుల ప్రగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాల ని, విద్యార్థుల భవిష్యత్తుపై అవగాహనతో, సరియైన చర్య లను తీసుకోవాలని సూచిం చారు. మాట్లాడే భాష, ఆలో చన, ప్రవర్తనతో, ఎదుటి వారి లో తమదైన ముద్రను వేయా లని తెలిపారు. భవ్యిత్తుపై న మ్మకం ఉంచి, వినయంతో ప్రవ ర్తించాలని తెలిపారు. స్థిర ఆశ యాలను ఏర్పరచుకొని, దానికి తగ్గట్లు కష్టపడాలని తెలిపారు. స్వయంకృషి,పట్టుదల,స్వయం నియంత్రణతో, అనుకున్న లక్ష్యా లను సాధించాలని తెలిపారు. ఓర్పు, సహనం వల్ల ఫలితాలు మృదు మధురంగా ఉంటాయ ని తెలిపారు.చదువుతో పాటు, పుస్తకాలతో సహజీవనం చే యాలని,పుస్తకాలే ప్రాణ మిత్రు లు వంటివని, వాటి ద్వారా ఎంతో నేర్చుకోవచ్చునన్నారు. సరియైన ప్లానింగ్ లేని యెడల సమయము వృధా అవుతుంద న్నారు. పెద్దలపై తగిన గౌరవం తో, స్వయం కృషి, పట్టుదలతో సమస్యలను అధిగమించి, ఉన్నత స్థాయి అభివృద్ధిని సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కళాశాల యా జమాన్యం జె.యన్.టి.యు (కె) కాకినాడ వైస్ ఛాన్సలర్ డాక్టర్. కె.వి.యస్.జి మురళీకృష్ణ కు ఘన సన్మానం చేశారు. మొద టి సంవత్సర ఇన్చార్జి యస్.అ మర్నాధ్ మాట్లాడుతూ, కళా శాల కు ప్రతిరోజు హాజరు కాని విద్యార్థులకు, ఫోన్ ద్వారా మెసేజిలను విద్యార్థుల తల్లి తండ్రులకు తెలియ జేస్తున్నట్లు తెలిపారు. ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక కౌన్సిలర్ ని ఏర్పాటు చేసినట్లు, వారు ఆ విద్యార్థి హాజరు, వారి పురోభి వృద్ధి పై శ్రద్ధ వహిస్తారని తెలి పారు. విద్యార్థులు కళాశాలలో పాటించవలసిన నియమ నిబంధనలను తెలియజేశారు. మొదటి సంవత్సర ఇన్చార్జి యస్. అమర్ నాధ్ కన్వీనర్ గా వ్యవహరించిన ఈ కార్యక్రమం లో, అక్రిడిటేషన్స్ డైరెక్టర్ డాక్టర్ సి.సుబ్బారావు, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్.వి. రమణమూర్తి, వివిధవిభాగాధిపతులు, అధ్యా పక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# కౌలు రైతులుతప్పక కౌలు కార్డులు తీసుకోవాలి




**దర్శి, పెన్ పవర్ జూలై 22**

పెద్ద రైతుల వద్ద పొలం కౌలు కి తీస్కోని పంటలు సాగుచేయబోయే రైతులకి సిసిఆర్సి కార్డులు తీసుకోవాలని మండలవ్యవసాయాధికారి న్.లక్ష్మి నారాయణ చెప్పారు . ఈ రోజు రైతు సేవా కేంద్రం ఇండ్లచెరువు, మంగినపూడి లలో కౌలు పత్రాల మంజూరు పై రైతులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. సిసి ఆర్సి కార్డు కోసం భూ యజమాని ఆధార్ కార్డు, పొలం 1 మరియు రైతు యొక్క ఆధార్ నకలు పత్రాలు తీస్కొని సంబంధిత సచివాలయం లోని గ్రామ రెవిన్యూ అధికారిని సంప్రదించాలని కోరారు. ఈ సంవత్సరం ఒక్కో రైతు సేవా కేంద్రం పరిధిలో 73 కార్డులు ఇవ్వాలనే లక్ష్యాన్ని ఉన్నతాధికారులు నిర్దేశించినట్టు తెలిపారు. భూయజమాని హక్కులకు భంగం కలుగకుండా ప్రభు త్వం కౌలు దారు హక్కు చట్టం 2019 చేసిందని, కౌలుకు తీసుకున్న రైతుకి ఆ సంవత్సరం పంట మీద మాత్రమే హక్కు కలిగి ఉంటాడని తెలిపారు. పొలము మీద ఎలాంటి హక్కు ఉండదని, అమ్ముకోవడానికి కుదరదని తెలియజేశారు. ఈ కౌలుదారు కార్డు తీసుకోవడం వలన కౌలుదారులకు పంట నమోదు చేయించుకునేందుకు, ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం జరిగితే ఇన్పుట్ సబ్సిడీ పొందేందుకు, పండిన పంట ఉత్పత్తులను కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకునేందుకు ఉపయోగపడుతుందని తెలియజేశారు. అలాగే బ్యాంకుల ద్వారా రుణం పొందడానికి కూడా అవకాశం ఉందని తెలిపారు. గ్రామస్థాయిలో ప్రతి రైతు సేవా కేంద్రంలో గ్రామ రెవిన్యూ వ్యవసాయ సహాయకులు సచి వాలయ సిబ్బంది కౌలు రైతులని గుర్తించాలని కోరారు . కావున గ్రామం లోని రైతులు ఎవరైనా కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నట్లు అయితే తప్పకుండా కౌలు కార్డులు పొందాలని, దరఖాస్తు చేసిన మూడు దినాలు లోపల కార్డు మంజూరు చేయబడుతుందని తెలియజేశారు. పంట నమోదు లో కౌలు కార్డుదారులు అందరిని చేర్చాలని వ్యవసాయ అధికారి ఎన్ లక్ష్మీనారాయణ తెలియజేశారు. ప్రభుత్వం ద్వారా పంట సాగుకు అందించే రైతు భరోసా నిధులు కూడా పొలం లేని కౌలు దారులకు కార్డు ద్వారా అందజేస్తారని తెలిపారు. షెడ్యూల్ కులాలు, తెగలు వెనుకబడిన తరగతులు ముస్లిం మైనార్టీ కౌలు రైతులకు రైతు భరోసాకి అర్హులని తెలిపారు. కావున మండలంలోని కౌలు రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో వీఆర్వో లు డి.మాచెర్ల, కె.కోటయ్య , వి ఏ ఎ లు రాధిక, విన్నిబాబు, పంచాయత్ సెక్రెటరీ నాగార్జున ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఓవరాల్ ఛాంపియన్ సాధించిన నిజాంపట్నం జట్టు






**భట్టిప్రోలు పెన్ పవర్ జూలై 22**




ఆత్మకూరు తైక్వాండో అసోసియేషన్ గుంటూరు జిల్లా జూనియర్, సీనియర్ సెలక్షన్స్ జరిగాయి. అందులో భాగంగా అన్ని విభాగాలకు పోటీలు జరిగిగాయి. వివిధ కేటగిరి నుండి 180 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనగా 14 బంగారు మెడల్స్ సాధించారు. 2 సిల్వర్ మెడల్స్ 2 బ్రాంజి మెడల్స్ సాధించగా నిజాంపట్నం క్లబ్ నుంచి ఓవరాల్ ఛాంపియన్షిప్ సాధించినట్లు మాస్టారు కొక్కిలి గడ్డశ్రీనివాసరావు తెలియజేశారు. బహుమతులు పొందిన విద్యార్థి విద్యార్థినులు ఈవూరిప్రవీణ్ కుమార్ (సీనియర్స్ భాగం) తాడికొండ లోహిత్ ఆతిథ్య (సీనియర్స్ విభాగం) కొక్కిలిగడ్డ గురుమణి వర్మ (జూనియర్స్ కొక్కిలిగడ్డ నవ్య (జూనియర్) వి ప్రజ్ఞత( జూనియర్) ఎస్.కె .బాజీ ( జూనియర్) భాను ప్రకాష్ రెడ్డి (సబ్ జూనియర్) యశ్వంత్ రెడ్డి (సబ్ జూనియర్) అమ్రిన్ (సబ్ జూనియర్) అర్సి (సబ్ జూనియర్/పి చరిష్మా (సబ్ జూనియర్) పి సోఫియా ఖాన్ (సబ్ జూనియర్) జిన్నత్ తబుసూన్ (సబ్ జూనియర్) చరణ్ లక్ష్మి (సబ్ జూనియర్) వీరికి స్కూల్ అండ్ కాలేజీ మరియు జిల్లా సెక్రెటరీ ఐ పి సుబ్బారావు,అమీర్ భాష టోర్నమెంట్ ఆర్గనైజేషన్ కమిటీ మాస్టర్ సురేష్(డేవిడ్) నిజాంపట్నం క్రీడాకారులను అభినందించారు. వరుసుగాఛాంపియన్ షిప్ రెండు వసారి సాధించారని తెలిపారు.

# వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలి న్యాయ విజ్ఞాన సదస్సు




**కావలి పెన్ పవర్ జూలై 22**



కావలి పట్టణంలో సోమవారం కావలి సీనియర్ సివిల్ జడ్జి ఎం. శోభ ఆదేశాల మేరకు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లీగల్ మెంబర్ మరియు న్యాయవాది ఇసకల సాయిప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ, వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ వాడటం వలన ప్రాణ రక్షణ మరియు శిరస్సుకు వంటి వాటి నుంచి కాపాడుకోవచ్చని, అలాగే బజారుకు వెళ్లి తిరిగి క్షేమంగా ప్రమాదాలకు గురికాకుండా కుటుంబ సభ్యులు హెల్మెట్ ధరించుకొని ఆనందంగా గడపాలని, ఎవరి కుటుంబంలో కూడా హెల్మెట్ ధరించకపోవడం వారి కుటుంబాలు ప్రమాదబారిన పడకూడదనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే సంబంధిత అధికారులు జరిమానాలు విధిస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఆర్. సాయికృష్ణ కే. చంద్రశేఖర్ రెడ్డి ఎం. మాలకొండ రెడ్డి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దర్శి నియోజకవర్గం మరియు సర్కిల్ పరిధిలోని ఆయా మండలాల ప్రజలకు పోలీస్ వారి విజ్ఞప్తి


**దర్శి, పెన్ పవర్ జూలై 22**




మీ యొక్క మోటార్ సైకిల్/ఆటో/ కార్ ల మీద ఆర్టీవో ఇచ్చినటువంటి నంబర్ ప్లేట్ తప్ప మరి ఏ ఇతర నంబర్ ప్లేట్స్ వాడకూడదు. నంబర్ ప్లేట్స్ కనపడకుండా ఎలాంటి గుర్తులు గాని, చిహ్నాలు గాని ఇతరుల తాలుకా అని రాయకూడదు. మద్యం త్రాగి వాహనాలు నడుపరాదు. మోటార్ సైకిల్ మీద ఇద్దరకు మించి ప్రయాణించకూడదు. రాష్ డ్రైవింగ్ చేయరాదు. మోటార్ సైకిల్ నడుపు వారందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించవలెను. వాహనాలు అన్ని ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా పెట్టుకోవాలి. వ్యాపారస్తులు తమ షాప్ ల ముందు/రోడ్ మీద పార్కింగ్ చేపించకూడదు. పేకాట, క్రికెట్ బెట్టింగ్, కోడిపందాలు గురించి సమాచారం తెలిసిన యెడల ఈ క్రింది నంబర్ లకు తెలుపగలరు. సీఐ, షమీముల్లా దర్శి :9121102161. సైబర్ నేరాల గురించి అప్రమత్తంగా ఉండి ఫోన్ లలో వచ్చే లింక్ లు ఓపెన్ చేయకూడదు. మరియు లు ఇతరులకు చెప్పకూడదు. టోల్ ఫ్రీ నంబర్ 1930. కొంత మంది ఉద్యోగాలు ఇప్పిస్తామని కొన్ని ఆఫిసుల్లో తెలిసిన వారున్నారని డబ్బులు తీసుకొని మోసం చేస్తున్నారు అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలి. కొన్ని ఫేక్ లోన్ యాప్స్ ద్వారా లోన్లు ఇచ్చి తర్వాత లోన్ కట్టకుంటే మీయొక్క వీడియోస్ ఫొటోలు పెట్టి బ్లాక్ మెయిల్ చేస్తారు అందుకని అప్రూవల్ లేని యాప్ లోకి వెళ్లి లోన్స్ తీసుకోరాదు. కొంత మంది బంగారు వ్యాపారస్తులు గుర్తు తెలియని వాళ్ళ వద్దనుండి ఎటువంటి ఆధార్ కార్డులు కానీ ఫోన్ నంబర్స్ తీసుకోకుండా బంగారం కొంటున్నారు అది దొంగ సొమ్ము అని తెలితే అటువంటి వారి మీద కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుంది.

## పతకాలు సాధించిన సిబ్బందిని అభినందించిన ప్రకాశం జిల్లా ఎస్పీ..

### - ఏఆర్ దామోదర్ ఐ.పి.యస్..




**పెన్ పవర్,ఒంగోలు, జులై,22**

జూన్ 24 నుండి 30 వరకు అస్సాంలో జరిగిన 9వ ఆల్ ఇండియా పోలీస్ జూడో క్లస్టర్ -2024 జాతీయస్థాయి పోటీలలో ఏపీ పోలీస్ శాఖ నుండి ప్రాతినిథ్యం వహించి పెన్స్యాక్ శిలాట్ పోటీలో బంగారం పతాకం సాధించిన కె.చరణ్ తేజ (ఏఆర్పిసి)2803, పెంచాక్ సిలాత్ లో సిల్వర్ మెడల్ చేజిక్కించుకున్న యం.రాజశేఖర్, తైక్వాండో లో సిల్వర్ మెడల్ సొంతం చేసుకున్న కె.అరుణ్ కుమార్,మన్యం పార్వతీపురం, పెంచాక్ సిలాత్, కరాటే పోటీల్లో కాంస్య పతాకలు పొందిన పి.కల్పన కరాటే పోటీలలో కాంస్యం పతాకం సాధించిన ఏ.శ్రావణి కరాటే పోటీలలో కాంస్యం పతాకం సాధించిన టి. పావని కరాటే పోటీలలో కాంస్యం పతాకం సాధించిన వి. ప్రియాంక తైక్వాండో పోటీలలో కాంస్యం పతాకం సాధించిన యస్. ఫరహతుల్లాలను పోలీస్ కార్యాలయంలో సోమవారం ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. (మొత్తం -9, గోల్డ్ మెడల్ ,-1,సిల్వర్ మెడల్-2, బ్రంజ్ మెడల్స్ -6 సాధించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జాతీయ స్థాయి జరిగిన పోటీల కోసం ఒంగోలులోని పోలీస్ డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ సెంటర్ (డిటిసి)లో అద్భుతంగా శిక్షణ పొంది తైక్వాండో, కరాటే మరియు పెంచాక్ సిలాత్ క్రీడాకారులు ఉత్తమ ప్రదర్శన చేసి పతకాలు సాధించారని, ఒకవైపు పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూనే మరోవైపు క్రీడల పట్ల ఉన్న ఆసక్తితో నిరంతర సాధన చేస్తూ జాతీయస్థాయిలో పతకాలు సాధించడం చాలా గొప్ప విషయమని ప్రసంశించారు.రాష్ట్రం నుండి జాతీయ స్థాయిలో పతకాలు సాధించడం రాష్ట్ర పోలీస్ శాఖకు గర్వకారణమన్నారు. అలాగే భవిష్యత్తు లో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు ఉన్నారు.

